
**కార్మికుల వేతనాలు పెంచాలి**



2





2

**ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలి**



AKSHARA TODAY

# అక్షర టుడే

TOWARDS... TRUTH. TRUST. TREND

www.aksharatoday.in


## నీట్ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** జిల్లాలో నీట్ పీజీ ఎంట్రెన్స్ పరీక్షకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని సీపీ సాయిచైతన్య పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశా రు. జిల్లా కేంద్రంలో, ఆర్మూర్ సబ్ డివిజన్ పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద ఆంక్షలు విధించినట్లు ఆయన వివరించారు. ఆగస్టు 3వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్ష జరుగుతుందని పేర్కొన్నా రు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా భద్రతను కట్టుదిట్టం చేశామని సీపీ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అండర్ సెక్షన్ 163 బీఎన్ఎస్ అమలులో ఉంటుందన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.





## జిల్లాలో 30, 30ఏ పోలీస్ యాక్టు అమలు

**అక్షరటుడే, కామారెడ్డి :** శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగులు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ప్రజాధనానికి నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని హెచ్చరించారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు సహకరించాలని కోరారు. అనుమతి లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**అక్షరటుడే, ఇందూరు:** నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కృష్ణమోహన్ తెలిపారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఆగస్టు ఒకటి నుంచి 11వ తేదీలోపు మెడికల్ కళాశాలలో అందజేయాలని సూచించారు. 13న దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ జరుగుతుందని తెలిపారు. అనంతరం కళాశాలలోనే ఆగస్టు 14న ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూ ఉంటుందని సూచించారు. వైద్య కళాశాలలో ప్రొఫెసర్ పోస్టులు-3, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులు-5, అసిస్టెంట్ ప్రొఫెసర్-31, ట్యూటర్-5, సీనియర్ రెసిడెంట్ పోస్టులు-24 భర్తీ చేస్తున్నామని ఆయన తెలిపారు. ఆసక్తి గల పూర్తి వివరాలకు మెడికల్ కళాశాలలో సంప్రదించాలని లేదా వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

## లంచం అడిగితే సమాచారమివ్వండి..



**అక్షరటుడే, కామారెడ్డి:** అవినీతికి పాల్పడుతున్న ప్రభుత్వ అధికారులపై ఏసీబీ కొరడా ఝులిపిస్తోంది. వరుసగా దాడులు చేస్తూ అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. ప్రజలకు ఏసీబీని మరింత చేరువ చేసే ఉద్దేశంతో వివిధ రకాల చర్యలు తీసుకుంటోంది. ఎవరైనా అధికారులు లంచం అడిగితే తేలికగా సమాచారం ఇచ్చేలా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా టోల్ ఫ్రీ నంబర్లను ప్రజలకు అందిస్తోంది. ఇందుకోసం నిజామాబాద్, కామారెడ్డి పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో 1064 టోల్ ఫ్రీ నంబర్ స్టిక్కర్లను అతికించారు. ఏదైనా పని నిమిత్తం కార్యాలయాలకు వెళ్లినప్పుడు అధికారులు లంచం అడిగితే తమకు సమాచారం ఇవ్వాలని ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా విద్యార్థుల కల నెరవేరింది. తెలంగాణ యూని వర్సిటీలో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో యూనివర్సిటీ, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఉన్నా.. ఇంజినీరింగ్ కాలేజీ మాత్రం లేదు. దీంతో ఇక్కడ కళాశాల ఏర్పాటు చేయాలని కొన్నేళ్లుగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వాసులు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి మంజూరు చేసింది.**

– అక్షరటుడే, డిచ్‌పల్లి




# ఇంజినీరింగ్ కళాశాల

▸ ఉత్తర్వులు జారీ చేసిన ఉన్నత విద్యామండలి ▸ ఈ విద్యాసంవత్సరం నుంచే తరగతులు ప్రారంభం

ఉమ్మడి జిల్లాలో ఎంతో మంది విద్యార్థులు ఇంజినీరింగ్ చదువుతున్నారు. అయితే స్థానికంగా కొన్ని ప్రైవేట్ కాలేజీలు ఉన్నప్పటికీ ప్రభుత్వ కళాశాల లేక ఇన్నాళ్లు విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో జిల్లాలో ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు కొన్నేళ్లుగా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ కాలేజీని ఇంజినీరింగ్ కాలేజీగా మారుస్తారని గతంలో ప్రచారం జరిగింది. తాజాగా 2025-26 విద్యా సంవత్సరం నుంచి తెయూలో తరగతులు ప్రారంభించాలని ఉన్నత విద్యా మండలి కార్యదర్శి యోగితా రాణా జీవోలో పేర్కొన్నారు.

### కళాశాల ఏర్పాటుకు అనువుగా భవనం..

తెయూలో రెండు నెలల క్రితం రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి పర్యటించారు. ఆ సందర్భంగా ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు ఆవశ్యకతను సిబ్బంది ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్లు సమాచారం. ఇప్పటికే రూ.22 కోట్ల రూసా నిధులతో నిర్మించిన అతిపెద్ద సైన్స్ భవనం ఉందని వారు తెలిపారు. దీంట్లో కాలేజీ ఏర్పాటు చేస్తే ప్రభుత్వంపై ఆర్థిక భారం పడదని చెప్పినట్లు తెలిసింది. ఆయన ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో కాలేజీ ఏర్పాటుకు ఆమోదం తెలిపినట్లు సమాచారం. జిల్లాకు చెందిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్‌కుమార్ గౌడ్, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి గతంలో ప్రతిపాదనలు పంపారు.



తెయూలో ఎన్ఎస్‌యూఐ నాయకుల సంబరాలు



సౌత్ క్యాంపస్‌లో డాక్టరేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

### ఏయే కోర్సుల్లో ప్రవేశాలంటే..

తెలంగాణ వర్సిటీలోనే ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ రావడంతో విద్యార్థుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. అలాగే ఈ విద్యాసంవత్సరానికి గాను బీటెక్ (సీఎస్ఈ), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్ సైన్స్, ఐటీ, డాటా సైన్స్ కోర్సులను మంజూరు చేసింది.

### త్వరలోనే సీట్ల భర్తీ..

ఇంజినీరింగ్ కాలేజీల్లో సీట్ల భర్తీకి తొలి విడత కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తయింది. దీంతో మూడు విడతలో కాలేజీలో సీట్లను భర్తీ చేయనున్నారు. ఈ ఏడాదే తరగతులు ప్రారంభం కానున్నాయి. మొత్తం నాలుగు కోర్సుల్లో 60 చొప్పున 240 సీట్లు ఈ కాలేజీలో భర్తీ చేస్తారు.

## తెయూకు త్వరలో సీఎం రేవంత్ రెడ్డి: వీసీ

తెలంగాణ యూనివర్సిటీకి త్వరలో సీఎం రేవంత్ రెడ్డి రానున్నారని వీసీ యాదగిరి రావు తెలిపారు. వర్సిటీలో గురువారం నిర్వహించిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టులో సీఎం రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనలో భాగంగా తెయూకు రానున్నారని పేర్కొన్నారు. ప్రాంగణంలోని సైన్స్ కళాశాల భవనాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. వర్సిటీలో ఇంజినీరింగ్ కళాశాల మంజూరు చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్యే భూపతిరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఇంజినీరింగ్ కళాశాలలో ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభిస్తామని తెలిపారు. అందుకు తగ్గట్లుగా మూడో ఫేజ్‌లో సీట్ల కేటాయింపు జరుగుతుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ యాదగిరి పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న వీసీ

## జంతర్ మంతర్ ధర్నాకు కవిత రావాలి

**రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు**

**అక్షరటుడే, కామారెడ్డి:** బీసీల కోసం కొట్లాడాలనుకుంటున్న కవితకు చిత్తశుద్ధి ఉంటే జంతర్ మంతర్ వద్ద తాము చేపట్టబోయే ధర్నాలో పాల్గొనాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు అన్నారు. ఢిల్లీలో నిర్వహించనున్న ధర్నాలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై మాట్లాడాలన్నారు. మహిళా కాంగ్రెస్ అధ్యకురాలిగా ధర్నాకు తాను ఆహ్వానిస్తున్నానని తెలిపారు. జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆమె కామారెడ్డిలో పర్యటించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడి నుంచి కాంగ్రెస్ కార్యాలయం వరకు పాదయాత్రగా చేరుకున్నారు. పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సునీత రావు మాట్లాడారు. కేసీఆర్ ఇంట్లో కుంపటి మొదలైందన్నారు. వాళ్లలో వాళ్లకే ఐక్యత లేదని, ఎవరు ఏం మాట్లాడుతున్నారో తెలియదన్నారు. బీసీలకు ఎమ్మెల్సీ కవిత ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. బీసీల గురించి కవిత మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు.



విలేకరులతో మాట్లాడుతున్న సునీతరావు

### బీజేపీవి మతతత్వ రాజకీయాలు

బీజేపీ మతతత్వ రాజకీయాలు చేస్తోందని సునీత రావు ఆరోపించారు. ముస్లింలను పక్కకు తొలగించాలని బీజేపీ చూస్తుందని, వాళ్లు మనుషులు కాదా అని ప్రశ్నించారు. కులగణనను అడ్డుకునేలా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్ర రావు మాట్లాడుతున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు అగ్రకులాల వారికి ప్రాధాన్యత ఇస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## రిమార్క్ లేకుండా పదవీ విరమణ అభినందనీయం

**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** ఎలాంటి రిమార్క్ లేకుండా పదవీ విరమణ చేయడం గొప్ప విషయమని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య కొనియాడారు. పోలీస్ కార్యాలయంలో గురువారం రిటైర్ అవుతున్న వేల్పూర్ ఏఎస్సై సీహెచ్ మురళీధర్‌రాజు, ఏఆర్ ఎస్సైలు ఐఎల్ నర్సింలు, ఎస్ సత్యనారాయణ గౌడ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పనిఒత్తిడి ఉంటుందని పేర్కొన్నారు. ఆ ఒత్తిడిలో పనిచేస్తూ ఎలాంటి రిమార్క్ లేకుండా పనిచేయడం గొప్ప విషయమన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని.. వీరు డిపార్ట్‌మెంట్‌కు చేసిన సేవలు ఎంతో విలువైనవన్నారు. పదవీ విరమణ అనంతరం ఎలాంటి సాయం అవసరమైనా పోలీస్‌శాఖ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, తిరుపతి, సతీష్ వారికుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వైద్యులు అందుబాటులో ఉండాలి



**అక్షరటుడే, భీమ్‌గల్:** ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. భీమ్‌గల్ పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రం పరిసర ప్రాంతాలను సబ్ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఆవరణలో పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. పీహెచ్‌సీలో అన్నిరకాల మందులు అందుబాటులో ఉన్నాయో లేదా అనే విషయాలను ఫార్మసిస్ట్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీవో సంతోష్ కుమార్ డాక్టర్ అజయ్ పవార్, సిబ్బంది ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పర్యవేక్షణలో నిర్లక్ష్యం తగదు



**అక్షరటుడే, లింగంపేట:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పర్యవేక్షణలో నిర్లక్ష్యం తగదని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఎల్లారెడ్డిలోని తన క్యాంప్ కార్యాలయంలో గురువారం నియోజకవర్గస్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా చేపట్టాలని, పారిశుధ్య పనులు నిర్వహించాలన్నారు. గ్రామాల్లో సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో ఆర్డీవో పార్థ నర్సింహారెడ్డి, డీఎల్పీవో సురేందర్, ఆయా మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు, నీటి పారుదల శాఖ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


అక్షర టుడే Web News E-Paper

**విలేకరులు కావలెను**

అనతి కాలంలోనే మిలియన్ల మంది పాఠకులను సొంతం చేసుకుని.. డిజిటల్ మీడియాలో దూసుకెళ్తున్న అక్షరటుడేలో పనిచేసేందుకు విలేకరులు కావలెను. తెలుగులో తప్పులు లేకుండా రాయగలిగి, సామాజిక స్పృహతో స్పందించే ఉత్సాహం ఉండి.. అనుభవజ్ఞులైన వారికి మొదటి ప్రాధాన్యం ఉంటుంది. ఆర్మూర్, బాల్కొండ, నందిపేట, కామారెడ్డి, వర్ని, బిచ్కుంద, జుక్కల్, మద్నూర్‌లకు విలేకరులు కావలెను. ఆసక్తి గల వారు 9010337369 నంబరును సంప్రదించగలరు

WWW.AKSHARATODAY.IN


## అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి



**అక్షరటుడే, ఇందూరు:** నగరంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. నగరంలో ఆయా ప్రాంతాల్లో గురువారం పర్యటించారు. అమృత్ 2.0 పథకం కింద ఖానాపూర్, కాలూర్‌లో చేపట్టిన ట్యాంకుల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ట్యాంక్ నిర్మిస్తున్న ప్రాంతానికి ఆనుకొని ప్రభుత్వ పాఠశాల ఉన్నందున ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దుబ్బలో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పైప్‌లైన్ పనులు మందకొడిగా సాగుతుండడంతో గుత్తేదార్లపై అసహనం వ్యక్తం చేశారు. నగరంలోని ఖలీల్‌వాడి, అహ్మదీ బజార్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్లను కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్‌వో డాక్టర్ రాజశ్రీ, నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ రవిబాబు తదితరులు ఉన్నారు.

## భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

**అక్షరటుడే, బాన్సువాడ:** భూభారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి.. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి సూచించారు. నస్రుల్లాబాద్ తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం సందర్శించారు. భూభారతిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లపై ఎంపీడీవో, డీఎల్‌పీవో, పంచాయతీ కార్యదర్శులతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఎప్పటికప్పుడు మాట్లాడి.. నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన ప్రతి ఒక్క లబ్ధిదారు ఇంటి నిర్మాణం ప్రారంభించేలా చూడాలని చెప్పారు.



రికార్డులను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

# ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలి

**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ:** పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో సిబ్బంది మర్యాదగా మాట్లాడాలని ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారం ఐదో టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డు, రైటర్ రూంను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసుల్లో ఉన్న వాహనాల అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని ఎస్సై గంగాధర్‌కు సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా కాలనీలను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఏసీపీ సూచించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు.


ఐదో టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి

### నిఘా పెంచాలి

స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై నిఘాల పెంచాలని ఏసీపీ సూచించారు. ఇసుక, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలన్నారు. ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్ తదితర వాటిపై నిఘా పెంచాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



**అక్షరటుడే, బాన్సువాడ:** పేదింటి ఆడ బిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వరం లాంటిదని ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలో బాన్సువాడ, బీర్కూరు, నస్రుల్లాబాద్ మండలాల లబ్ధిదారులకు గురువారం చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, బీర్కూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్యామల, నాయకులు జంగం గంగాధర్, అంజిరెడ్డి, ఎజాస్, ఖాలేఖ్, పిట్ల శ్రీధర్, మోహన్ నాయక్, దావూద్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



**అక్షరటుడే, ఆర్మూర్:** ప్రజలు తమ చుట్టూపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు పేర్కొన్నారు. పట్టణంలోని 8, 21వ వార్డుల్లో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ సింగిల్ యూస్ ప్లాస్టిక్ బ్యాన్ చేయాలని.. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేష్, వార్డు ఆఫీసర్లు, సానిటరీ జవాన్లు, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## 5న ఆర్మూర్‌లో సన్నాహక గర్జన సదస్సు




**అక్షరటుడే,ఆర్మూర్:** పట్టణంలో నిర్వహించనున్న వికలాంగుల, చేయూత పెన్షన్‌దారుల సన్నాహక గర్జన సదస్సును సక్సెస్ చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనక ప్రమోద్ మాదిగ పిలుపు నిచ్చారు. వేల్పూర్ మండలంలోని లక్కోర, ముప్కాల్ మండల కేంద్రంలో వికలాంగులు, బీడీ కార్మికులతో గురువారం మాట్లాడారు. పట్టణంలోని ఎంఆర్ గార్డెన్స్‌లో ఆగస్టు 5న గర్జన సదస్సుకు ప్రతిఒక్క కార్మికుడు తరలిరావాలని సూచించారు. సదస్సుకు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ హాజరు కానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ గ్రామ అధ్యక్షుడు పావని, ఉపాధ్యక్షుడు జలంధర్, కార్యదర్శి అద్వల నర్సయ్య, ఉమ్మెడ జంగన్న, మదస్తు శ్రీనివాస్, మదస్తు నారాయణ, చేపూరు సాయన్న, జల్లెండ్ల గంగా మోహన్, చిన్న సామెల్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత మహిళకు న్యాయం చేయాలి



**అక్షరటుడే, బాన్సువాడ:** బీర్కూర్‌కు చెందిన ఓ దళితను మోసం చేసిన వ్యక్తులపై కఠినచర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. డీఎస్పీ విఠల్ రెడ్డిని గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతర వారు మాట్లాడుతూ.. మహిళను పెళ్లి చేసుకొని మోసం చేయడంతో పాటు దాడి చేసిన వ్యక్తులపై పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళకు ఆమె కుమారుడికి న్యాయ జరిగేలా చూడాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేడ్కర్ సంఘం నాయకులు, డివిజన్ మాల మహానాడు నాయకుడు బంగారు మైసయ్య, మల్లూరు సాయిలు, దేశాయిపేట ప్రశాంత్, బాల సాయిలు, మన్నే చిన్న సాయిలు, గున్న సాయిలు, బాలరాజ్, రఘు, భయ్యని కృష్ణ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు పరిహారం పెంచాలి



**అక్షరటుడే, బాన్సువాడ:** సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణించిన భవన నిర్మాణ కార్మికులకు పరిహారం పెంచాలని రాష్ట్ర బిల్డింగ్, అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాస్ రాములు డిమాండ్ చేశారు. బాన్సువాడ పట్టణంలోని గురువారం సీపీఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికుల సహజ మరణానికి ప్రస్తుతం కార్మిక శాఖ నుంచి ఇస్తున్న రూ. లక్ష నుంచి రూ.3 లక్షలకు పెంచాలని, ప్రమాదవశాత్తు మరణించిన ఇస్తున్న రూ. 6లక్షల నుంచి రూ. 10లక్షల పెంచాలని డిమాండ్ చేశారు. ప్రసూతి, కూతురు పెళ్లికి ఇస్తున్న రూ.30 వేల నుంచి రూ.లక్షకు పెంచాలని డిమాండ్ చేశారు. పరిహారం పెంపు కోసం భవన నిర్మాణ కార్మికులు ధర్నాలు, పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం నాయకులు దర్శన్, జావీద్, నగేష్, అహ్మద్, ఎల్లయ్య, సాయిలు, రాజామణి పాల్గొన్నారు.

## అమలు కాని హామీలను ప్రజలు ప్రశ్నించాలి

**అక్షరటుడే, ఆర్మూర్:** కాంగ్రెస్ చేపడుతున్న పాదయాత్రలో అమలు కాని హామీలను ప్రజలు ప్రశ్నించాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. ఆర్మూర్ మీదుగా కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ చేపడుతున్న పాదయాత్రలో ప్రజలు ఆ పార్టీ ఇచ్చిన హామీలను ఎండగట్టాలన్నారు. హామీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని జీవన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీ ప్రజల కోసం చేపట్టిన యాత్ర పాదయాత్ర కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం చంపేసిన ఆరు గ్యారెంటీల అంతిమ యాత్ర అని ఆయన వెల్లడించారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల్లో ఓట్లడిగే హక్కు లేదన్నారు. పాదయాత్రలో కాంగ్రెస్ మోసాలపై ప్రజలంతా తిరగబడాలని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణం.. అభినందనీయం



**అక్షరటుడే, ఇందూరు:** ప్రజా అవసరాల నిమిత్తం కమ్యూనిటీ హాల్ నిర్మించడం అభినందనీయమని అర్బన్ ఎమ్మెల్యే దంపాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నగరంలోని ఓల్డ్ ఎన్జీవోస్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భవిష్యత్తులో కాలనీలో ఆయా కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. నిర్మాణానికి తన వంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, మాజీ కార్పొరేటర్ కృష్ణ, కొండ ఆశన్న, ఇల్లెందుల ప్రభాకర్, కాలనీవాసులకు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేయాలి..

**అక్షరటుడే, బాన్సువాడ:** పట్టణంలో అనుమతులు లేకుండా కొనసాగుతున్న శ్రీ చైతన్య పాఠశాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం పాఠశాల ఎదుట విద్యార్థి సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌ఛార్జిని ప్రశ్నించగా.. శ్రీ చైతన్య పాఠశాల కాదని, కేవలం ట్యూషన్ సెంటర్ అని సమాధానం ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా తరగతులు కొనసాగిస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను తక్షణమే విద్యాశాఖ అధికారులు సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఒక సంవత్సర కాలం భవిష్యత్ వృథా అవుతుందని చెప్పారు. ఇలాగే కొనసాగితే విద్యార్థి సంఘాలు విద్యాశాఖ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ (ఎస్) జిల్లా అధ్యక్షుడు బాల్ రాజ్, టీఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర నాయకుడు పుట్ట భాస్కర్, టీఎస్ పీ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, సాయిబాబా, శివకుమార్, ఫాజిల్, అబ్దుల్ హాకీం, ప్రశాంత్, నిఖిల్, మేఘనాథ్, నవీన్, గణేష్, వేణు గౌడ్, రవీందర్ గౌడ్, మహేష్, జీవన్ పాల్గొన్నారు.






## సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అక్షరటుడే, లింగంపేట:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ యూనిట్ అధికారి గోవింద్ రెడ్డి అన్నారు. లింగంపేట మండలం కొట్టాల గడ్డ తండాలో గురువారం వైద్య శిబిరం నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. తండాలో దోమల నివారణ మందులను పిచికారీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం భాగ్య, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ పరిశీలన



**అక్షరటుడే, భీమ్‌గల్:** బడాభీమ్‌గల్ గ్రామంలో ఫేస్ రికగ్నైజేషన్ ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తున్న విధానాన్ని ఎంపీడీవో సంతోష్ కుమార్ గురువారం పరిశీలించారు. లింగాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తున్న ఇంద్ర మహిళను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల కోసం మహిళా సంఘాల సభ్యులు అడిగిన వెంటనే రుణాలు ఇవ్వాలన్నారు. ఆయన వెంట మండల కో-ఆర్డినేటర్ రమేష్ ఎంపీవో జావిద్ అలీ, కార్యదర్శి రజిత తదితరులున్నారు.

## వయ్యారి భామ మొక్కల తొలగింపు



అక్షర కథనానికి స్పందన

**అక్షరటుడే,కోటగిరి:** పోతంగల్ మండల కేంద్రంలోని పలు కాలనీలో వయ్యారిభామ మొక్కలను జీపీ సిబ్బంది తొలగించారు. 'వయ్యారి భామ మొక్కలను తొలగించరూ..' శీర్షికన కథనం ప్రచురితం కాగా.. అధికారులు స్పందించారు. సిబ్బందితో గురువారం మొక్కలను తొలగింపజేశారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

## కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలి




**అక్షరటుడే, ఇందూరు:** కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు పెంచాలని టీయూసీఐ జాతీయ ఉపాధ్యక్షుడు వనమాల కృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టరేట్ ముందు గురువారం టీయూసీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు కనీస పెన్షన్ రూ.9వేలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ కంటే తెలంగాణ కార్మికులకు తక్కువ వేతనాలు ఉండడం సిగ్గుచేటన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం కార్మికులను మోసం చేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అదే ధోరణిలో ప్రవర్తిస్తోందని మండిపడ్డారు. భవిష్యత్తులో బీఆర్‌ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, సుధాకర్, ఉపాధ్యక్షులు వెంకన్న, రాజేశ్వర్, మల్లేష్, మురళి, కిరణ్, రవి, హేమలత, సుమలత, శారద, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడి మృతి.. ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట కుటుంబీకుల ఆందోళన

**అక్షరటుడే, బాన్సువాడ:** పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బాలుడు మృతి చెందాడు. దీంతో బాలుడి కుటుంబీకులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బిచ్కుంద మండల శాంతాపూర్ గ్రామానికి చెందిన భానుప్రసాద్‌కు (16) మంగళవారం రాత్రి జ్వరం రావడంతో స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అయితే ఆస్పత్రిలో పరిస్థితి విషమించినప్పటికీ పట్టించుకోలేదని.. ఉదయం నిజామాబాద్ ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించారని బాధితులు తెలిపారు. దీంతో బాలుడిని వెంటనే నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో బాలుడి మృతదేహాన్ని బాన్సువాడకు తీసుకెళ్లి ప్రైవేట్ ఆస్పత్రి ఎదుట ఉంచి ఆందోళనకు దిగారు. సీఐ అశోక్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను సముదాయించారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**అక్షరటుడే, భీమ్‌గల్:** మండల కేంద్రంలోని వ్యవసాయ బావిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కమ్మర్‌పల్లి శివారులోని పాటి హనుమాన్ ఆలయ పరిసరాల్లోని బావిలో మృతదేహం ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బావిలో నుంచి బయటకు తీయించారు. మృతుడికి 40 ఏళ్లు ఉండవచ్చని.. బ్రౌన్ కలర్ ప్యాంట్, బ్లూ కలర్ ఫుల్‌షర్ట్ వేసుకుని ఉన్నాడని.. సమాచారం తెలిస్తే కమ్మర్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఎస్సై పేర్కొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన బోధన చేయాలి

**అక్షరటుడే, భీమ్‌గల్:** సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు శాస్త్ర సాంకేతిక, సమకాలీన అంశాల్లో విద్యార్థులకు బోధించాలని ఎంఈవో బట్టు రాజేశ్వర్ అన్నారు. కిసాన్ నగర్‌లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర కాంప్లెక్స్ సమావేశాలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని కావాల్సిన మౌలిక సదుపాయాలను, ఉపాధ్యాయులను కొరత లేకుండా అందిస్తుందన్నారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని సూచించారు. సమావేశంలో రాష్ట్ర రిసోర్స్ పర్సన్స్ క్యాతం నరేందర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలూరు, వేల్పూర్ శ్రీనివాస్, నేళ్ల శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెండోర, బాల్కొండ, మెండోరా, ముప్కాల్, ఆర్మూర్, ఆలూరు తదితర మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

